ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అధికారులు ● కొన్ని తక్షణమే పరిష్కారం..మిగతావి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశాలు

కొడంగల్ జూలై 1 : ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఎంపీ డీవో, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి సారిగా ఎంపీ డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. ప్రజావాణిని ప్రజలు సద్వి నియోగం చేసుకొని సమస్యలకు సత్వర పరిష్కారం అం దుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బల రాం, వెటర్నరీ ఏడీ డా.నోహా, ఏడీఏ శంకర్ రాథోడ్, ఎంపీవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ధారూరు: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సం బంధిత అధికారులు తక్షణమే పరిష్కారానికి కృషి చేయా లని ఎంపీడీవో నర్సింహులు అన్నారు. సోమ వారం ధారూరు మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధారూరు తహసీల్దార్ షాజిదాబేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీవో షఫిఉల్లా, ఏపీవో సురేశ్‌కుమార్, ఏపీ ఎం పండరి, విద్యుత్ ఏఈ వేణు గోపాల్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ నీరజ ఉన్నారు.

బంట్వారం: ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా ప్రతి సోమ వారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజా వాణిలో అర్జీ పెట్టుకోవాలని ఎంపీడీవో రాములు తెలియజేశారు. సోమ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ వో విజయ్‌కుమార్, ఏపీవో సుధాకర్, ఏపీఎం దేవయ్య, తది తర శాఖల అధికారులు హాజరయ్యారు.

పెద్దేముల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

కోట్‌పల్లి: కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణిలో ఇన్‌చార్జీ ఎంపీడీవో డానియెల్, తహ సీల్దార్ ఆశాజ్యోతి, వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు.

మర్పల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్ర మమని ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు. సోమవారం మం డల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది దరఖాస్తులు స్వీకరించనట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేశ్, సూపరింటెండెంట్ కృష్ణారావు, ఎంఈవో విద్యాసాగర్, ఎంపీవో సుశీల్ కుమార్, ఏపీఎం మధుకర్, ఏపీవో అంజిరెడ్డి, ఏవో వసంత, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దేముల్: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మండలంలో మొత్తం మూడు ఫిర్యాదులను స్వీకరించినట్లు మండల ఎంపీ డీవో తెలిపారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె.కిషన్, ఎంపీవో రమేశ్‌కుమార్, ఏపీఎం బాలయ్య, ఏపీవో నర్సిం హు లు, ఏవో నజీరోద్దీన్, పశువైద్యాధికారి వెంకట రాజు, విద్యుత్ ఏఈ రఘువీర్, పీఆర్ ఏఈ సిద్ధార్థ, ఫారెస్టు బీట్ ఆఫీసర్ హేమంత్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

బషీరాబాద్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు వచ్చాయని తహ సీల్దార్ ఎస్ వెంకటేశ్ తెలిపారు. నాలుగు ఫిర్యాదులు రెవెన్యూ కు సంబంధించినవి కాగా ఒక్క ఫిర్యాదు మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించింది, మరో ఫిర్యాదు విద్యుత్ శాఖకు సంబంధించినదిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ డీవో రాఘవులు, ఎంపీవో రమేశ్ అధికారులు పాల్గొన్నారు.

దోమ: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమ వారం ఆరు ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎంపీడీవో మహేశ్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పురుషో త్తం, ఎంఈవో హరిశ్చందర్, వైద్యాధికారిణి రజని,ఏవో ప్రభా కర్ రావు,ఎంపీవో సోమలింగం,ఏపీవో దస్తయ్య, ఏఈ కిరణ్, ఏపీఎం సురేశ్ పాల్గొన్నారు.

దోమ : ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

తాండూరు అభివృద్ధే ప్రధాన ధ్యేయం

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, జూలై 1: తాండూరు అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీపీ అని తాగౌడ్ అధ్యక్షతన మండలి చివరి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కచ్చితంగా చేస్తామని వివరించారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. విద్యావ్యవస్థ బాగుపడాలనే ఉద్దేశంతో ప్రతి పాఠశాలలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం రోజు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కరణ్‌కోట గ్రామంలో రేషన్ దుకాణం ఒక్కటే ఉందని, జనాభా 10 వేలు ఉందని ఎంపీటీసీ రాజ్‌కుమార్ సమా వేశంలో ప్రస్తావించారు. కనీసం గ్రామంలో నాలుగు రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కల్పించుకొని ఈ విషయాన్ని కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారా నికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కరెంట్ సమస్య తలె త్తకుండా చూడాలని పలువురు ఎంపీటీసీలు కోరారు. ఐదేండ్ల పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలు పొంది, ఈ సమాశాలకు రావాలని వారు ఆక్షాంక్షించారు. ఎంపీపీ అని తాగౌడ్ మాట్లాడుతూ ఐదేండ్ల పాటు మండలంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్ మాట్లాడుతూ ఎంపీటీసీలు, ఎంపీపీకి సంపూర్ణ సహకారం అందించారని గుర్తు చేశారు. అధికారుల సహకా రంతో మండలంలో పలు అభివృద్ధిపనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ తారాసింగ్, ఎంపీటీసీలు నరేందర్‌రెడ్డి, రాజ్‌కు మార్, వసంత్‌కుమార్, శివకుమార్ ఉన్నారు.

ఎంపీపీ అనితాగౌడ్, వైస్ ఎంపీపీ స్వరూపరెడ్డిలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

సమయానికి రైతుభరోసా ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి

పరిగి, జూలై 1: వానకాలం, యాసంగి రెండు పంటలు విత్తనాలు వేసే సమయానికి రైతు భరోసా ఇవ్వాలని పలువురు పేర్కొన్నారు. సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డిల అధ్యక్షతన రైతుభరోసాపై నిర్వహించిన సమావేశంలో సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ బి.సుభాష్‌చందర్‌రెడ్డి, నారాయణ పూర్‌కు చెందిన రాంచంద్రయ్య, చిట్యాల్ వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ వ్యవసాయం చేసే ప్రతి రైతుకూ రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పరిమితి లేకుండా ఎంత భూమి ఉంటే అంత వరకు, వ్యవసాయం చేసే వారికి రైతుభరోసా ఇస్తే వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

గత ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు రైతుబంధు సకాలంలో ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం సమయం దాటినా రైతుభరోసా ఇవ్వడం లేదని, సకాలంలో రైతుకు పెట్టుబడి సహాయం చేస్తేనే ఉపయో గకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. 20 ఎకరాల వరకు భూమి ఉన్న వారికి సైతం పంటలు పండించే వారికి రైతుభరోసా ఇవ్వాల్సిందేనని వారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి మా ట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలన్నారు. లే అవుట్లు చేసిన భూములు, బీడు భూములు, గుట్టలకు కాకుండా సాగుభూములన్నింటికీ రైతుభరోసా ఇవ్వా లని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, సీఈవో అమరేందర్‌రెడ్డి, డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రూ.10.07లక్షలకు తైబజార్ వేలం

పరిగి, జూలై 1: పరిగి తైబజార్ వేలంపాట సోమవారం ఉదయం మున్సిపల్ కార్యా లయంలో నిర్వహించగా రూ.10.07లక్షల కు ఎం.డి.ఫైజాన్ దక్కించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, కమి షనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, వెంకటేశ్, రవీంద్రల సమక్షంలో సోమ వారం ఉదయం తైబజార్ వేలంపాట నిర్వ హించారు. ఈ సందర్భంగా ఈ వేలం పాటలో ముగ్గురు పాల్గొనగా రూ. 10.07 లక్షలకు పరిగి తైబజార్‌ను ఎం.డి.ఫైజాన్ దక్కించుకున్నట్లు కమిషనర్ వెంకటయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ సంపత్‌కుమార్, నాయకులు బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడు ఆత్మహత్య

కొడంగల్, జూలై1: బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట గ్రామంలో సోమవారం జరి గింది. హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్ కథనం ప్రకారం.. గుండ్లకుంట గ్రామానికి చెందిన పెద్ద భీములు కుమారుడు వెంక టేశ్ (16) ఆరు నెలల కాలంగా సుద్దకట్టు వ్యాధితో బాధపడుతున్నాడు. హైదరా బాద్‌లో వైద్యం పొందుతున్నాడు , కానీ మూత్ర విసర్జన సమయంలో అతిగా మం టతో బాధపడుతున్నట్లు మృతుడి తల్లిదం డ్రులు పేర్కొన్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం పొలానికి వెళ్లి క్రిమిసంహాక మం దు తాగి, ఇంటికి తిరిగి వచ్చి తల్లిదం డ్రు లకు మందు తాగినట్లు చెప్పాడు. వెంటనే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలి పారు. మృతుడి తండ్రి పెద్ద భీములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

బషీరాబాద్, జూలై 1: మండల కేంద్రం లోని జూనియర్ కళాశాలలో ప్రవేశానికి బాల, బాలికల నుంచి దరఖాస్తులను స్వీక రి స్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నర్సింహారెడ్డి సోమవారం తెలిపారు. జడ్పీ బాలుర పాఠశాల భవనంలో కొత్తగా కాలే జీని ఏర్పాటైందని, మొదటి దశ దరఖా స్తుల స్వీకరణ పూర్తయిందని, రెండో దశ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగు తుంద న్నారు. ఇంటర్‌లో తెలుగు, ఆంగ్ల మాధ్య మాల్లో బోధన ఉంటుందన్నారు. ఎంపీపీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఎంపీహెచ్ డబ్ల్యూ ఓకేషనల్ కోర్సులుంటాయన్నారు.

గ్రామ పంచాయతీకి రూ2 లక్షల 36 వేల ఆదాయం

తైబజార్, వాటర్ ఫిల్టర్ వేలం..

పెద్దేముల్, జూలై 1 : గ్రామ పంచాయతీ పరిధిలోఉన్న తైబజార్, తాగునీటి వాటర్ ఫిల్టర్ల వేలంతో పెద్దేముల్ గ్రామ పంచా యతీకి రూ.2 లక్షల 36 వేల ఆదాయం సమకూరిందని పెద్దేముల్ గ్రామ పం చా యతీ కార్యదర్శి చంద్రప్ప తెలిపారు. సోమవారం పెద్దేముల్ గ్రామ పంచాయతీ ఆవరణలో 2024-25 ఆర్థిక సంవత్స రానికి అద్దెకు ఇవ్వడానికి గ్రామ పంచా యతీ పరిధిలో ఉన్న తై బజారు, తాగునీటి వాటర్ ఫిల్టర్‌లను గ్రామస్తుల సమక్షంలో బహిరంగా వేలం పాటనిర్వహించారు. ఇం దులో ఐదు మంది పాల్గొన్నారు. కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కారోబార్ నర్సి రెడ్డి, సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు, నాలా కబ్జాలను కూల్చేయండి

- రూ.16 కోట్లతో చిలుక వాగు అభివృద్ధి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, జూలై 1: తాండూరు పట్టణంలోని పలు వార్డుల్లో వరద నీరు రోడ్లపై నిలవడం, ఇండ్లల్లోకి వెళ్లడంతో వెంటనే స్పందించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సోమవారం అధికారులు, స్థానిక నేతలతో సమీక్ష నిర్వహించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చే యాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా నాలా కబ్జాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే రూ.16 కోట్లతో చిలుక వాగు పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం కృషి చేస్తు న్నట్లు తెలిపారు. పాలిషింగ్ యూనిట్ల వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లు, వీధి దీపాలపై కూడ దృష్టి సారించి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేస్తామ న్నారు. అందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రక్షాళన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. నిర్ల క్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి, డీస్పీ బాలకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు అందజేస్తున్న సీఐ శ్రీనివాస్

పరిగి, జూలై 1: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పరిగి సీఐ శ్రీనివాస్ సూచించారు. సోమవారం పరిగి మండలం కాళ్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, మ్యాట్లు, చెప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలని చెప్పారు. సెల్‌ఫోన్‌లు అవసరానికి, సాధ్యమైనంత వరకు మంచి కోసం ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పి.చంద్రయ్య, అంకిత సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రకాష్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంకటయ్య, సంస్థ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగ్యూ నిర్మూలనకు అందరూ సహకరించాలి


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, జూలై 1 : డెంగ్యూ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కోరారు. మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పుట్ట కుండా, కుట్టకుండా చూసుకొనడం ద్వారా డెంగ్యూను తరిమికొడదామని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తి ని అరికడదామని చెప్పారు. నీటి నిలువ ఉండ కుండా చూసుకోవాలని పేర్కొన్నారు. దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ వాసియా తబసుమ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దోమలు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవాలి

బొంరాస్‌పేట, జూలై 1 : ఇండ్లలో, ఇంటి పరిసరాల్లో దోమలు వ్యాప్తిచెందకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని పైలేరియా కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఫకీరప్ప అన్నారు. సోమ వారం మండలంలోని ఎనికేపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికీ తిరిగి దోమల నివాస స్థావరాలను పరిశీలించి వాటిని నిర్మూలించే విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి వనరులపై తప్పక మూతలు ఉంచాలని, ఇంటి పైకప్పుల్లో, పరిసరాలలో, పాతటైర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, వాడి పడేసిన కొబ్బరి బొండాలు, పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, విని యోగించని రోళ్లు, పగిలిపోయిన మట్టి కుండలు, పాడైపోయిన కూలర్లు, ఫ్రిజ్‌లలో నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని అన్నారు. వీటిలో నీరు నిల్వ ఉంటే దోమలు వాటిలో చేరి గుడ్లు పెట్టి వ్యాప్తిచెందుతాయని అన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, సీజ నల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫకీరప్ప ప్రజలకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

బడిబయటి విద్యార్థి బడిలో చేరిక

బొంరాస్‌పేట, జూలై 1 : మండలంలోని మదన్‌పల్లితండాకు చెందిన బడిబయటి విద్యార్థి ఆకాశ్‌ను సీఆర్‌పీ సోమ్లానాయక్ సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించాడు. క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని హెచ్‌ఎం హరిలాల్ విద్యార్థికి సూచించారు. అనంతరం ఆకాశ్‌కు పాఠ్య పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ కంప్యూటర్ ఆపరేటర్ మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

పెద్దేముల్, జూలై 1 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రూ. 2 కోట్ల 48 లక్షల వివిధ రకాల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలను చేయనున్నారని పెద్దేముల్ ఎంపీడీవో జర్నప్ప సోమవారం తెలిపారు.ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో విలేక రులతో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 15వ ఆర్థిక కమీషన్ నిధులు రూ. కోటి 56 లక్షలతో నూతనంగా నిర్మిం చిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అదే విధంగా మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లి, మారేపల్లి,కందనెల్లి తండా,ఎర్రగడ్డ తండా గ్రామ పంచాయతీలలో ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనాలను,అదే విధంగా గిర్మాపూర్ గ్రామంలో రూ.12 లక్షల తో నూతనంగా నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదిని మంగళవారం ప్రారంభిస్తార న్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికా రులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

■ కొత్త చట్టాలపై అవగాహన..

బొంరాస్‌పేట, జూలై 1 : దేశంలో సోమవారం నుంచి అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై ఎస్సై అబ్దుల్ రవూఫ్ మండలంలోని దుద్యాల, బాపల్లితండాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. దేశంలో ఇంత వరకు కొనసాగిన ఐసీసీ, సీఆర్‌పీసీ చట్టాల స్థానంలో సోమవారం నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్‌సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధి నయమ్ చట్టాలు అమల్లోకి వచ్చాయి. వీటి గురించి ఎస్సై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త చట్టాలను ప్రజలు అవగాహన చేసుకుని నడుచుకోవాలని సూచించారు.

■ బాధితులకు ఫోన్లు అప్పగింత..

బొంరాస్‌పేట, జూలై 1 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు అప్పగించినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మదన్‌పల్లి గ్రామానికి చెందిన రాజు, బోడబండతండాకు చెందిన లక్ష్మణ్ నాయక్‌లు రెండు నెలల కిందట తమ ఫోన్ల ను పోగొట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సోమవారం ఫోన్ల ఆచూకీని కనుగొని బాధితులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

■ పాఠశాల పనుల్లో నాణ్యత ఉండాలి

బంట్వారం, జూలై1: అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల్లో నాణ్యత ఉండాలని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రొంపల్లి, మంగ్రాస్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు పనులు చేయిస్తున్న వీవోలకు ఆయన పలు సూచనలు చేశారు. తాగునీరు వృథా కాకుండా ఉంచాలని, అదే విధంగా మరుగు దొడ్ల నిర్మాణంలో సైతం నీటి సరఫరా సక్రమంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మైదానం సైతం అనుకూలంగా మార్చాలన్నారు.ఆయన వెంట ఎంపీవో విజయ్‌కుమార్, ఏపీవో సుధాకర్, ఈసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

■ ఏక్‌పేడ్ మాకే నామ్..

కొడంగల్, జూలై 1: అమ్మపేరుతో ఒక మొక్కను నాటండని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక బాలాజీనగర్, జీసీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ 'ఏక్‌పేడ్ మాకే నామ్'అనే కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటినట్లు తెలిపారు. అమ్మకు గుర్తుగా వన మహో త్సవంలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి దగ్గర అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి వాటిని పోషించాలని తెలిపారు. కార్యక్రమంలో టీచరుఅబ్దుల్ హఖ్, సుహాసిని పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ..

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

దోమ, జూలై 1: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా పథకం అభిప్రాయ సేకరణ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధి కారి (డీసీవో) ఈశ్వరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మెజారిటీ రైతులు.. సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, పది ఎకరాలకు మించకుండా ఇవ్వాలని తెలిపారు. మరి కొంత మంది రైతులు ఐదు ఎకరాలకు,ఏడు ఎకరాల వరకు మాత్రమే ఇవ్వా లనే అభిప్రాయాన్ని తెలిపారు.కొంత మంది రైతులు రైతు ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అన్ని ఎక రాలకు రైతు భరోసా కల్పించాలన్నారు. రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ రెండు నెలల ముందే తీసుకొని సకాలంలో రైతులకు రైతు భరోసా ఇస్తే సాగు సమయాని డబ్బులు వచ్చేవన్నారు. కాలయాపన చేయడం తగదని మరి కొంత మంది రైతులు అభిప్రాయపడ్డారు. చిన్న , సన్నకారు రైతులకు రైతు భరోసా ఇస్తే బాగుంటుందని దోమ మండల సర్పంచ్‌ల సం ఘం అధ్యక్షుడు రాజిరెడ్డి తెలిపారు.వైస్ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ ఉద్యోగులు, బం జరు భూములు, రియల్టర్లు కొన్న భూములకు రైతు భరోసా ఇవ్వరాదన్నారు.అనంతరం డీసీవో ఈశ్వరయ్య మాట్లాడుతూ రైతు భరోసాపై తెలిపిన ప్రతి రైతు అభిప్రాయాన్ని నివేదిక రూపంలో ప్రభుత్వానికి చేరవేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మ య్యముదిరాజ్, వైస్ ఎంపీపీ మల్లేశం, కాంగ్రెస్ నాయకుడు యాదవరెడ్డి,ఏవో ప్రభా కర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రావు,ఏఈవోలు కావ్య,చెన్నయ్య,సాయి తేజ, పాల్గొన్నారు.

పంటల నమోదును పరిశీలించిన అధికారులు..

దోమ, జూలై 1: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామాన్ని సహాయ వ్యవసాయ సంచాల కులు సౌజన్యా లక్ష్మీకుమారి సోమవారం సందర్శించి వివిధ దశలలో ఉన్న పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కటే పంటను కాకుండా మిశ్రమ పంటలను సాగు చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANT